క్లుప్తంగా

సెలవుల వేళ జాగ్రత్తలు తప్పనిసరి


ఎస్సై జుబేదా బేగం

సుజాతనగర్: దసరా పండుగ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై జుబేదా బేగం తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ దసరా సెలవుల సమయంలో ఊరికి వెళ్లే వారు విలువైన ఆభరణాలు, డబ్బులను బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. ఊరికి వెళ్లేముందు పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులు లేదా 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.


ఎస్సై రాణా ప్రతాప్

జూలూరుపాడు: దసరా సెలవులకు ఊరికి వెళ్లే వారు జాగ్రత్త తీసుకోవాలని జూలూరుపాడు ఎస్సై బి.రాణా ప్రతాప్ అన్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ... దసరా పండుగ సమయంలో ఇళ్లలో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. దసరా పండక్కి ఊళ్లకు వెళ్లే వారికి ఆయన తగు సూచనలు చేశారు. సీసీ కెమెరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకొని డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచాలన్నారు. అనుమానం ఉంటే 100 నంబర్‌కు గానీ, 8712682041ను సంప్రదించాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచరూరల్: మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద పాండురంగాపురం రైతులు, ప్రజలు చేపటిన రిలే దీక్షలకు పానిశెట్టి శనివారం సంఘీభావం ప్రకటించారు. పంచాయతీలో ఉన్న ప్రతీ రైతుకు ఎలాంటి షరుతులు లేకుండా రుణమాఫీ చేయాలని, పట్టా పాస్ పుస్తకాలు, రైతుబంధు ఇవ్వాలన్నారు.

డిప్యూటీ సీఎంకు సన్మానం


సన్మానిస్తున్న శివకుమార్

కొత్తగూడెం రూరల్: అమెరికా, జపాన్ పర్యటనలను ముగించుకుని వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపకుడు మద్దెల శివకుమార్ హైదరబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శాలువాతో శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ కళాసేవా సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

పెద్దమ్మతల్లికి పూజలు


పూజలు చేస్తున్న నాయకులు

పాల్వంచరూరల్: మండల పరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువు దీరిన శ్రీకనకదుర్గ (పెద్దమ్మతల్లి) అమ్మవారిని శనివారం బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావు దంపతులతోపాటు కిలారు నాగేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపల్ వైస్‌చైర్మన్ దామోదర్ యాదవ్, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్యలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాలను అందజేశారు. ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, కౌన్సిలర్ అంబుల వేణు, నాయకులు బాలకృష్ణ, బండ్లపల్లి వెంకటనారాయణ, గంధం వెంగళరావు, మల్లేల శ్రీ రాంమూర్తి పాల్గొన్నారు.

అధికారిక వేదికపై పార్టీ నాయకులు!

సూపర్‌బజార్(కొత్తగూడెం): పార్టీల నాయకులను అధికారిక వేదికలపై కూర్చోబెడుతున్నారని, దీనికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్లకార్డులతో శనివారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి కలెక్టరేట్ ఏఓ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను వదిలే కార్యక్రమంలో అధికారిక వేదికపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు సీపీఐ, కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, నాయకులు హుస్సేన్, చెనిగరపు నిరంజన్‌కుమార్, బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ కష్టమే..

సింగరేణి ప్రధానాస్పత్రిలో పనిచేయని సీటీ స్కాన్ మిషన్

- 15 రోజులుగా మూలన పడినా పట్టించుకోని వైనం
- ఇబ్బంది పడుతున్న కార్మిక కుటుంబాలు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ప్రధానాస్పత్రి సమస్యలకు నిలయంగా మారింది. ఆస్పత్రిలో 15 రోజులుగా సీటీ స్కాన్ మిషన్ పనిచేయకపోవడంతో ఆస్పత్రికి వచ్చే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఆస్పత్రిలో సుమారు 200 పడకల్లో రోగులు వైద్యసేవలు పొందుతున్నారు. అంతే కాకుండా నిత్యం సుమారు 1,000 మంది వరకు ఓపీకి సింగరేణి వ్యాపిత 11 ఏరియాల నుండి కార్మికులు వస్తుంటారు. పీఎంఈకి, ఐఎంఈకి డెలివరీకి ఇతర సమస్యల మీద వందల మంది కార్మికులు తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు వస్తుంటారు. ఆస్పత్రిలో స్కాన్‌కు సంబంధించిన ఒక విద్యుత్ బోర్డ్‌లో తలెత్తిన సమస్య కారణంగా ఆ మిషన్ 15 రోజల నుంచి పనిచేయక రోగులు ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించి వేలాది రూపాయలను వెచ్చించాల్సి వస్తుంది. కార్మికులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ వైద్యులు దృష్టి సారించకపోవడం విచారకరమని, మరమ్మతు చేయకుండా పదిహేను రోజులుగా తాళం వేసి రోగులను ఇబ్బంది పెట్టడం సరికాదని కార్మికులు వాపోతున్నారు.

అత్యవసర సేవలూ అంతంతే..

కార్మికులు పనిస్థలంలో ప్రమాదం జరిగినా లేదా అత్యవసర సమయంలో చికిత్స అందించేందుకు యాజమాన్యం లక్షల రుపాయలను ఖర్చుచేసి యూనిట్లను ఏర్పాటు చేసింది. కానీ అత్యవసర సేవలు అందించే క్రిటికల్ కేర్ యూనిట్, ఐసీయూ విభాగాల్లో పరికరాలు సరిగ్గా పనిచేయటం లేదని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. బీపీ, పల్స్ రేటింగ్, హార్ట్ బీటింగ్ తదితర సమస్యలు తెలుసుకునే పారామీటర్ మానిటర్లు, ఏసీలు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీటీస్కాన్ మిషన్ మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేవాలని కార్మికులు కోరుతున్నారు.


సింగరేణి ప్రధానాస్పత్రి ముఖద్వారం



తాళం వేసిన సీటీ స్కాన్ గది

మెరుగైన సేవలు అందించాలి



ఆస్పత్రిలో సేవలు ఆశించిన విధంగా ఉండటం లేదు. ఆస్పత్రి వర్గాలు చొరవ చూపి రోగులకు సకాలంలో వైద్యం అందించి మందులు పంపిణీ చేయాలి. కొన్నిరోజులుగా ఆస్పత్రిలో సీటీస్కాన్ మెషిన్, ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డ్ పనిచేయటం లేదు. ఇకనైనా మరమ్మతు చేయించి క్యాజువాలిటీలో మూడు షిఫ్టులు అందుబాటులో ఉండేవిదంగా చర్యలు చేపట్టాలి.
– వంగా వెంకట్, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ

సింగరేణి గ్రౌండ్‌లో దసరా ఉత్సవాలు

- మైదానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోరం, చైర్మన్ డీవీ

ఇల్లెందు: ఇల్లెందు పట్టణంలో విజయదశమి ఉత్సవాల అంగరంగ వైభవంగా సాగనున్నాయి. పట్టణంలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో జమ్మి, రావణ వధ, మ్యూజికల్ నైట్ కార్యక్రమాల కోసం ముమ్మురంగా ఏర్పాట్లు చేయబోతున్నారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు జేకే సింగరేణి మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు డానియేల్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి..

దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ యాదగిరి, మేనేజర్ అంకుషావళీలు కోరారు. శనివారం గ్రౌండ్‌ను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఇల్లెందుకు దసరా ఉత్సవాలకు ఉన్న ప్రత్యేకతను కాపాడుతామని, ప్రజలు, మండప కమిటీలు సహకరించాలని కోరారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.


గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోరం, చైర్మన్ డీవీ

ఈ మేరకు శనివారం బద్దుతండా నుంచి ఏకలవ్య మోడల్ స్కూల్ వరకు గిరిజన సంక్షేమ శాఖ, ఆర్టికల్ 275(1) నిధులు రూ.50 లక్షలతో 600 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతతో త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఏఈ, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.నాగభవానీ, ఎంపీడీఓ జి.రవీంద్రరావు, ఏఈ సలార్, ఎంపీఓ జేఎల్ గణేష్ గాంధీ, ఎస్సై పోగుల సురేష్, కోరం సురేందర్, ఈది గణేష్, మధురెడ్డి, రెడ్యానాయక్, పోశాలు, సర్దార్, హర్ష, ధనసరి, పాయం, ఊకే రామకృష్ణ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ జంతువులను వేటాడొద్దు


అవగాహన కల్పిస్తున్న రేంజర్లు

పాల్వంచరూరల్: స్వేచ్ఛగా అడవిలో సంచరించే జంతువులను వేటాడొద్దని వాటిని సంరక్షించాలని ఫారెస్ట్ రేంజర్లు కవిత మాధురి, కనకమ్మలు సూచించారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా శనివారం కిన్నెరసాని అభయారణ్యం పరిధిలోని యానంబైల్ రేంజ్‌లోగల ఒంటిగుడిసే, క్రాంతినగర్ తదితర గుత్తికోయ గ్రామాల్లో వైల్డ్‌లైఫ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్లు పాల్గొని మాట్లాడారు. జంతువులను వేటాటి చంపడం చట్ట ప్రకారం నేరమన్నారు. జంతువులను ఉచ్చులు పెట్టిన, బాణాలువేసి చంపిన శిక్షఅర్హులన్నారు. అడవిలో జంతువులను ప్రతి ఒక్కరూ కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైల్డ్‌లైఫ్ ఎఫ్‌బీఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై నిరాహార దీక్ష


దీక్ష చేస్తున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ వద్ద బీజేపీ అనుబంధ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎలాంటి షరతులు లేకుండా సాగుభూమి ఉన్న రైతులందరికీ రూ 2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ధరణి చట్టాన్ని రద్దు చేయాలని, మాన్యువల్ పహణీ వ్యవస్థ పునరుద్ధరించి అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకాల ఇవ్వాలన్నారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు దరఖాస్తు చేసిన వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ రమాదేవికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా పాల్వంచ మండలాధ్యక్షుడు దాసరి రమేష్, నాయకులు ఎం.బాబురావు, ఉపేందర్, లాలు, ఎం.వెంకటేష్, నగేష్, సీహెచ్.మధుసూదన్‌రెడ్డి, ప్రశాంత్, నరేష్, సాగర్, లింగయ్య, దాసరి వెంకన్న, మంగమ్మ పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం తేవాలి

కొత్తగూడెంఅర్బన్: మంత్రాలు, చేతబడుల పేరుతో భౌతిక దాడులు చేసి హత్యలు జరుగుతున్నాయని వీటిని నిర్మూలించాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకురావాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నేషనల్ కో ఆర్డినేటర్ చార్వాక అన్నారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల్లో మంత్రాలు చేస్తుందన్న నెపంతో మహిళను హత్య చేయడాన్ని ఖండించారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం కల్పించడం ప్రశ్నించే తత్వాన్ని అలవర్చడం ప్రభుత్వాల బాధ్యతన్నారు. విద్యార్థి దశ నుండే మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు. ఈ సమావేశంలో సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్, ఎస్ఎస్ఎఫ్ సభ్యులు సుజాత, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చార్వాక

కొనసాగుతున్న బతుకమ్మ సంబురాలు

టేకులపల్లి: టేకులపల్లి మండల పరిధిలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో డీఎంహెచ్ఓ భాస్కర్‌నాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బాలాజీ నాయక్ హాజరై వైద్య సిబ్బందితో కలిసి ఆటపాటలతో సందడి చేశారు. స్థానిక వైద్యాధికారి కందుల దినేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్‌నర్స్ చంద్రకళ, సూపర్‌వైజర్లు గుజ్జా విజయ, కౌసల్య సింగ్, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వీరభద్రమ్మ, ఎల్లమ్మ, నాగలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

ప్రియదర్శినిలో..

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ శారద కుటీర్ మేనేజింగ్ ట్రస్టీ సరిత, షీ టీం ఎస్ఐ రమాదేవిలు పాల్గొని వేడుకలను ప్రారంభించారు. చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు, డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నయింపాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీఈటీ కాశిమల్ల రమేష్, విద్యార్థినులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో...

కొత్తగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ప్రోగ్రామింగ్ ఆఫీసర్,బండి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు, కోలాటం, పాటలు, నృత్య ప్రదర్శనతో అత్యంత భక్తిశ్రద్ధలతో, సంస్కృతి, సాంప్రదాయంగా నిర్వహించారు. అధ్యాపకులు జాస్తి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.


టేకులపల్లి: బతుకమ్మ వేడుకల్లో డీఎంహెచ్ఓ భాస్కర్‌నాయక్, తదితరులు

జూలూరుపాడు: మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం నాలుగో రోజు నానబెట్టిన బియ్యం, నువ్వులు, పాలు, బెల్లంతో కలిపి తయారు చేసిన నైవేద్యం పెట్టి బతుకమ్మలను మహిళలు, యువతులు పూజించి, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడి చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.


కొత్తగూడెంఅర్బన్: బతుకమ్మలతో విద్యార్థినులు


జూలూరుపాడు: గుండెపుడిలో..

ప్రజా వైద్యశాల ప్రారంభం


ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు: ఇల్లెందు నెంబర్–2 బస్తీలో అత్యాధునిక సదుపాయాలతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా వైద్యశాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ జి.రవిబాబు శనివారం ప్రారంభించారు. డాక్టర్ జి. హర్షవర్ధన్ ఆహ్వానం మేరకు ఆస్పత్రిని రిబ్బన్ కట్ చేసి క్యాజువాల్టీ, ఆపరేషన్ థియేటర్లు, మెడికల్ షాపు, స్కానింగ్, ఎక్స్‌రే యూనిట్, మహిళలు, పురుషులు జనరల్ వార్డులు, ఐసీయూ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి. రవి తేజస్వినీ, సింధు, రామ్ నివాస్, పి.మాధురీ, నాయకులు, ప్రజా సంఘాల సభ్యులు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

పండగలోపు వేతనాలు చెల్లించాలి

టేకులపల్లి: కాంట్రాక్ట్ కార్మికులకు పండగలోపు వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు దుబాకుల ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు, ఓబీలో ఇతర విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు నేటికీ వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ప్రతీ నెల వేతనాలు చెల్లింపులో ఆలస్యం చేస్తున్నారని ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలిపినా స్పందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ లోపు వేతనాలు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

డీఎస్సీ అభ్యర్థుల జాబితా సవరించాలి

టేకులపల్లి: తప్పులతడకగా ఉన్న డీఎస్సీ 2008 ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ అభ్యర్థుల జాబితాను సవరించి మరో లిస్టుని ప్రకటించాలని టీఎస్‌టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలో శనివారం అభ్యర్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. డ్యూయల్ పోస్టులో ఎంపికైన అభ్యర్థుల పేర్లను తొలగించకపోవడంతో వారికి తీరని అన్యాయం జరిగిందని, తద్వారా లిస్టులో పేరు రాలేదని వాపోయారు. ఇప్పటికైనా బాధితుల పేర్లను లిస్టులో చేర్చాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల డీఈఓలు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, భాస్కర్, సత్యం, జనార్ధన్, బుజ్జమ్మ పాల్గొన్నారు.

ఆర్టిజన్లను ఉద్యోగులుగా గుర్తించాలి

పాల్వంచ: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్‌లను కన్వర్షన్ చేసి ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణా విద్యుత్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కోరారు. శనివారం స్థానిక కేటీపీఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేటీపీఎస్ వాలీబాల్ గ్రౌండ్‌లో ఈ నెల 7 సాయంత్రం 5.30గంటలకు మహాసభను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర చైర్మెన్ కె.ఈశ్వరరావు, కన్వీనర్ ఎం.ఎ.వజీర్ హాజరవుతారన్నారు. కేటీపీఎస్ జేఏసీ చైర్మెన్ ఎం.నరసింహారెడ్డి, కన్వీనర్ తోట త్రినాథ్, కో చైర్మెన్ ఎస్.రమేష్, కో కన్వీనర్ రజనీ కుమార్, శారద, పరిపూర్ణ సాయి కిరణ్, కన్నయ్య, సాయిబాబా, రమేష్, వీరస్వామి, రాధాబాయి, సేవ్యా పాల్గొన్నారు.

వెంకటస్వామి సేవలు ఆదర్శనీయం

ఇల్లెందు: కేంద్ర మాజీ మంత్రి దివంగత జి.వెంకటస్వామి జయంతి వేడుకలు సింగరేణిలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఏరియా జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఓటుజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజీఎం(ఇఇ) గిరిధర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణమోహన్, గుర్తింపు సంఘం బ్రాంచీ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం, కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయంలో వెంకటస్వామి జయంతి వేడులకు ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం ఎం.శాలేంరాజు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ.రజాక్, ఎస్‌హోటూ జీఎం కోటిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు గట్టయ్య, ఏజీఎం సివిల్ రామకృష్ణ, డీజీఎం పర్సనల్ శివకేశవరావు, ఏజెంట్ రవీందర్, డీజీఎం ఐఈడీ యోహాన్, పీఓ మురళి, ఐటీ మేనేజర్ శేషాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం శ్రమించిన వ్యక్తి గడ్డం వెంకట స్వామి అని, ఆశయాలు సాధించాలని కేటీపీఎస్ 5,6 దశల సీఈ ఎం.ప్రభాకర్ రావు అన్నారు. గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా శనివారం కేటీపీఎస్ 5,6 దశల పరిపాలన భవనం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఈలు వి.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, జీవి.ధర్మారావు, పి.కృష్ణ, డీవైసీసీఏ పి.రామారావు, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ కిరణ్, ఫైర్ ఆఫీసర్ యడ్ల శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధాకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: స్థానిక తహసీల్‌లో వెంకటస్వామి చిత్రపటానికి తహసీల్దార్ కె.స్వాతి బిందు, ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిర్దావర్ తిరుపతిరావు, సిబ్బంది ఉన్నారు.


ఇల్లెందు: నివాళులర్పిస్తున్న జీఎం, తదితరులు


పాల్వంచ: కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో..



సింగరేణి(కొత్తగూడెం): నివాళులర్పిస్తున్న జీఎం


జూలూరుపాడులో..

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

ఇల్లెందు: క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు, మానసిక ఒత్తిడి నుంచి బయటపడే అవకాశం ఉంటుందని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన రీజియన్ స్థాయి ఫుట్ బాల్ పోటీలను శనివారం ఇల్లెందు 24 గ్రౌండ్‌లో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గుర్తింపు సంఘం బ్రాంచీ సెక్రెటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, క్రీడల గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, క్రీడల సమన్వయకర్త రమేష్ సింగ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు


టేకులపల్లి: అన్నపూర్ణాదేవిగా..

సుజాతనగర్: దేవీ నవ రాత్రుల్లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద శనివారం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీ అన్నపూర్ణాదేవీగా..

జూలూరుపాడు: మండలంలో శ్రీ దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శ్రీ అన్నపూర్ణాదేవీగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

ఇల్లెందురూరల్: దుర్గామాత శరన్నవరాత్రిలో భాగంగా మండలంలోని సుభాష్‌నగర్‌లో అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

టేకులపల్లి: మండలంలో మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో పూజలందుకున్నారు.

మైసమ్మ దేవాలయంలో చండీహోమం

పాల్వంచ: శ్రీ దేవీశరన్నరాత్రులు సందర్భంగా పాత పాల్వంచ గడియకట్టలోని శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో శనివారం అమ్మవారిని గాయత్రీదేవి అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా దేవాలయంలో పూజారులు ఫణికుమార్ శర్మ, పురాణం సుమన్ కుమార్ శర్మ, పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. డీసీఎంఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల బాధ్యులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, మల్లేష్, కరుకుల సతీష్, బర్ల పాపారావు, కిలారి సుజాత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


పాల్వంచ: హోమం నిర్వహిస్తున్న అర్చకులు


జూలూరుపాడు: రామచంద్రాపురంలో..


ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో..


సుజాతనగర్‌లో..